RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ    సంపుటి : 11    సంచిక : 276    పేజీలు : 6    వెల: రూ : 2    శుక్రవారం, 24 - ఫిబ్రవరి 2024

# తెలంగాణ ప్రజలకు రెండు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్



వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేసా-మన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయ-బోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పా-మో%ౌా%దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలో నే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు,తండ్రీకొడుకులు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## దేశ చరిత్రలో తొలిసారి..

# 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు



వాస్తవ తెలంగాణ న్యూస్. ఆంధ్రప్రదేశ్ :లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలతో హోరెత్తిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సామాన్యులకు మరింత చేరువ అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఒంగోలులో పర్యటించి స్థానికులు ఇళ్ల స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాల పంపిణీ, లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి జగన్ మాట్లాడారు. 31 లక్షల పేదలకు ఇళ్ల పట్టాలను పొజిషన్ సర్టిఫికెట్ల రూపేణా, అన్ డివైడెడ్ షేర్ ప్లాట్ల రూపేణా ఇచ్చే కార్యక్రమం జరిగిందని జగన్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలను సైతం రిజిస్ట్రేషన్ చేసి అక్కచెల్లెమ్మల చేతుల్లో పెడుతున్నామని జగన్ పేర్కొన్నారు."రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చే విషయంగానీ, శాశ్వతంగా మేలు చేసి అడుగులు వేసే విషయంలోగానీ, ఇళ్ల నిర్మాణం విషయంలో గానీ గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో గమనించాలి. మనం చేసే ప్రతి పనీ 58 నెలల కాలంలో వేసిన ప్రతి అడుగూ పేదల జీవితాలు మారాలి, వారి బతుకులు మారాలి, పేద పిల్లలు ఎదగాలి, భవిష్యత్ లో పేదరికం నుంచి బయటకొచ్చే పరిస్థితి రావాలని ప్రతి అడుగూ పడింది. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం ఉండటానికి వీల్లేదని, పేదలకిచ్చే ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులకు గానీ, ఎమ్మెల్యేలకు ఇచ్చే పట్టాలుగానీ, ఏ నిబంధనలైతే వాళ్లకు పెడతామో అటువంటి నిబంధనలతో ఇళ్ల పట్టాలను అందించాం" సీఎం జగన్ వెల్లడించారు."58 నెలల మన ప్రయాణంలో ప్రతి అడుగూ కూడా ఒక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చే విధంగా అడుగులు పడ్డాయని మీ బిడ్డగా సంతోషపడుతున్నా. గ్రామానికి, గ్రామ ప్రజలకు, పట్టణ ప్రజలకు అందించే పౌర సేవల విషయంలో, ఇంటింటికీ తలుపు తట్టి అందించే సేవల విషయంలో విప్లవాత్మకమార్పులు తెచ్చి మనందరి ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. ఈ విప్లవాలకు మూలం.. పేదలకోన్యాయం, పెద్దవారికో న్యాయం అన్న విధానాన్ని ప్రతి అడుగులోనూ మార్చేసేయాలి అనే తపన, తాపత్రయంతో పడిన అడుగులు" అని జగన్ అన్నారు.

# జిల్లాలో పోలింగ్ 92 శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు



స్వీప్ జిల్లా నోడల్ అధికారి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక.శ్రీనివాస విశ్వనాథ్.

ఏలూరు, ఫిబ్రవరి,17 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఏలూరు జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్‌శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో స్వీప్ చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలుతో జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఏలూరు కార్పొరేషన్ సమావేశ మందిరంలో శుక్రవారం 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ %డ% ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్' (స్వీప్) కార్యకలాపాలు %డ% స్వీప్ 2024 జిల్లా కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నిర్వహించిన పట్టణ ఓటర్ల చైతన్య కార్యక్రమంలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఓటర్లు అందరు ఓటు వేసి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపినిచ్చారు. 45 రోజుల స్వీప్ జిల్లా ప్రణాళిక అమలును డీపీఓ వివరించి జిల్లా ఏథికల్ ఓటింగ్ లక్ష్యం 92% అని, అన్ని ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో ఈ.వి.యమ్ వినియోగం, ఓటింగ్ విధానం తదితర అంశాలలో ప్రజలను చైతన్య పర్చడానికి యూట్యూబ్, ఇన్ స్ట్రాగ్రామ్, ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా మాధ్యమాలను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.అనంతరం డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ టర్నోవర్ ఇమ్లిమెంటేషన్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, దానిని క్షేత్రసా-ధయిలో పటిష్టంగా అమలు చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, సహకారం తీసుకుంటున్నామని, దానిలో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్, కార్మిక శాఖ సహకారంతో ఈరోజు పట్టణ ప్రాంతంలో స్వీప్ ద్వారా ఏథికల్ ఓటింగ్, ఓటింగ్ శాతం పెంచడం, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో జిల్లా సగటు ఎన్నికల పోలింగ్ 86 శాతం జిల్లాలో నమోదైతే, ఏలూరు పట్టణంలో కేవలం 68 శాతం ఉండని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏలూరు అర్బన్ తోపాటు నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, ప్రాంతాల్లోకూడా ఓటర్ టర్నవుట్ పెంపు లక్ష్యంగా అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విభిన్న ప్రతిభావంతులు నూరుశాతం ఓటు వినియోగించుకునేలా, వృద్ధాశ్రమంలో వున్నవారు ట్రాన్స్ జండర్స్ లను గుర్తించి వారు ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవసం-మైన ఏర్పాట్లను చెయ్యమని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఇప్పటికే ఆదేశించ్చినందున ఆ దిశగా కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులు, నడవలేనిపరిస్థితుల్లో ఉన్నవారు, తదితరులకోసం హెూం ఓటింగ్ అమలుచేసేందుకు ఎన్నికల కమీషన్ సన్నాహాలు చేస్తున్నదని ఇందుకు సంబంధించిన నిబంధనలు అందిన వెంటనే వాటిని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన 5 రోజులలోపు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ కు ధరఖాస్తు చేసుకోవల్సియుంటుందన్నారు. స్వీప్ కార్యక్రమంలో బాగంగా చునావ్ పాఠశాల కార్యక్రమాలను జరుపుతున్నామని డీపీఓ అన్నారు. కాలేజీలలో క్యాంపస్ అంబాసిడర్లతో ఆయా నియోజవర్గ రిటర్నింగ్ అధికారులు సమావేశాలు నిర్వహించి వారికి కూడా ఈవిఎంలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. . స్వీప్ కార్యక్రమాల అమలుపై కాలేజీలలో, మారుమూల ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాలలో అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా స్వామ్యంలో మనహక్కుల సాధనకు ఏవిధంగా పోరాడతామో అదే విదంగా ఓటుహక్కు వినియోగించుకోవడం కూడా బాధ్యతగా తీసుకోవాలన్నారు. అడిషనల్ కమీషనర్ చంద్రయ్య మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ టర్నవుట్ పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు వారి అభిష్టంమేరకు ప్రశాంతంగా సజావుగా తమఓటుహక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ నాగేశ్వరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వి ఎస్ యూ లో బిఏ ఎల్.ఎల్.బి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.




### కాకుటూరు వద్ద ఉన్నవి ఎస్ యూ ప్రాంగణం లోని వర్సిటీ కళాశాలలో శుక్రవారం


నెల్లూరు, వాస్తవ తెలంగాణ :ఉదయం జరిగిన బి.ఏ ఎల్ ఎల్ బి ఐదవ సంవత్సరం ఏడవ సెమిస్టర్ పరీక్షలు కి 84 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఐదవ సంవత్సరం 9వ సెమిస్టర్ పరీక్షలకు 75 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షలను వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. విజయానంద్ కుమార్ బాబు, డాక్టర్ కోట.నీలమణికంఠ పర్యవేక్షణలో జరిగాయి.

# హైలైట్స్

## ఎమ్మెల్యే లాస్య నందిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం



హైదరాబాద్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆమె అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. అతిపిన్న వయస్సులో ఎమ్మెల్యేగా నందిత ప్రజల మన్ననలు పొందారని చెపా-ౖరు. కష్టకాలంలో వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శుక్రవారం తెల్లవారుజామున పఠాన్‌చెరూ సమీపంలో ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతిచెందారు. ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రెయిలింగ్‌కు ఢీకొట్టడంతో ఎమ్మెల్యే అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. లాస్య నందిత తండ్రి, మాజీ ఎమ్మెల్యే సాయన్న గతేడాది ఇదే నెలలో మరణించిన విషయం



తెలిసిందే. దీంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నందితకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటోన్మెంట్ సీటు ఇచ్చారు. ఆమె బీజేపీ అభ్యర్థిపై ఘన విజయం సాధించారు.

## ఆలూరులో సపోర్ట్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత సమగ్ర కంటి పరీక్షలు.




ప్రజలే మా కుటుంబం. వారి క్షేమమే మా ధ్యేయం.
బెంగళూరు కిషోర్.

ఆలూరు ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణం లోనే కంటి పరీక్ష శిబిరా%శీ%. ఉచితంగా కంప్యూటరైజ్డ్ పరీక్షలు. బెంగళూరు కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.సపోర్ట్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని 03-03-2024 ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకుహాశ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆదోని- రోడ్, ఆలూరు నందు పేద బడుగు బలహీన వర్గాల కంటి చూపు కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత కంటి పరీక్షలతో పేదలకు ఎంతో సాంత్వన చేకూరుతోంది. పేదలకు మెరుగైన వైద్యహాసేవలందించడమే లక్ష్యంగా బెంగళూరు కిషోర్‌హా ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ కంటి సమస్యతో బాధపడుతున్న వారు రండి చీకటి జీవితాల్లో వెలుగులు నింపుకొని సుఖ సంతోషాలతో నిండు నూరేళు జీవించాలని ఆయన ఆలూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున ఆలూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవడానికి స్తోమత లేక ఇంటి దగ్గరే ఉండి బాధ పడుతున్న వారు తక్షణమే మూడో తారీకు జరిగే ఉచిత సమగ్ర కంటి పరీక్షలలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సపోర్ట్ ఫర్ సొసైటీ అధ్యక్షులు బెంగళూరు కిషోర్ ఆలూరు సర్పంచ్ అరుణా దేవి తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం బాధాకరం




**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**


ఉప్పల్, ఫిబ్రవరి 23 ( వాస్తవ తెలంగాణ ):అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సోదరి లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది స్వర్గస్తులైన సాయన్న జ్ఞాపకాలు చెదిరిపోక ముందే సోదరి లాస్య నందిత హఠాత్మరణం చెందడం ఎంతగానో కలచివేచిందన్నారు. లాస్య నందిత మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సంతాపం వ్యక్తం చేశారు.

# మాజీ కౌన్సిలర్ శ్రీరాములు గౌడ్ కు నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




నాచారం, ఫిబ్రవరి 23 ( వాస్తవ తెలంగాణ ):మల్లాపూర్ డివిజన్ 13 వార్డ్ మాజీ కౌన్సిలర్ మత్తల శ్రీరాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారళమ్మ లను దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

చిలుకానగర్, ఫిబ్రవరి 23 ( వాస్తవ తెలంగాణ ):చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గురువారం కుటుంబ సమేతంగా మేడారం సమ్మక్క సారళమ్మ లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ మేడారం అమ్మ వారులను దర్శించుకొని సమ్మక్క,సారలమ్మల ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పై , కెసిఆర్ పై ఉండాలని కోరినట్లు తెలిపారు.అమ్మ వారిని దర్శించుకున్నా వారిలో ఎదుల కొండల్ రెడ్డి, సుక్క కిరణ్ , బాల వాణి,రామానుజం, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామ్ రెడ్డి,ఫోటో బాలు, చిన్న తదితరులు పాల్గొన్నారు

# 27న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 23 ( వాస్తవ తెలంగాణ ) : గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, టీ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులు సభ్యత్వం పొంది గత పదిహేను సంవత్సరాలుగా ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇళ్ళస్థలాల కోసం పలు మార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, తెలంగాణ ఉద్యమానికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జర్నలిస్టులను వాడుకున్న కేసీఆర్... అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ళుగా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రజా పాలన లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని,తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరూ హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు




**- పరీక్షా కేంద్రాల్లో అన్ని ముందస్తు చర్యలు**
**- ఏపీపీఎస్సీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి.**
**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్.**
**- జిల్లాలో 80 కేంద్రాల్లో ఈనెల 25న పరీక్ష.**
**- హాజరుకానున్న 23908 మంది అభ్యర్థులు.**
**- విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్లో 0861-2331261 కాల్ సెంటర్ ఏర్పాటు**

నెల్లూరు, ఫిబ్రవరి 23 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :జిల్లా వ్యాప్తంగా ఈనెల 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో గ్రూప్-2 పరీక్షలు నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఓ లవన్న, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబురావు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈనెల 25న నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 23908 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, ఈ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రూట్ ఆఫీసర్లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థుల సందేహాల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జెసి తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నచో 0861-2331261 నెంబర్లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# ప్రజలే నాకు అధిష్టానం

**కార్యకర్తలే నాకు బలం**
**బొల్లినేని వెంకట రామారావు**
**ప్రజల నిర్ణయమే నా నిర్ణయం**



ఉదయగిరి ఫిబ్రవరి 23 ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ప్రజలే తనకు అధిష్టానమని కార్యకర్తలే తనకు బలమని ప్రజా నిర్ణయం తన శిరోధార్యంగా భావించి ముందుకు వెళతానని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉదయగిరి మాజీ శాసనసభ్యులుబొల్లినేని వెంకట రామారావు అన్నారు. శుక్రవారం ఉదయగిరిలోనిఆల్ ఖైర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు కానీ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కానీ తనకు ఎలాంటి పరిస్థితుల్లో అన్యాయం చేయరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2011 అక్టోబర్ నెలలో తాను రాజకీయ ప్రవేశం చేశానని ఉప ఎన్నికలు వచ్చే విషయం తనకు తెలియదని ఓడిపోతానని తెలిసి కూడా కాదు పోటీల్లో నిలబడ్డానని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమాలు తలపెట్టిన తానే ముందుండే నిర్వహిస్తూ పార్టీ ఉనికిని నెలలో దేశాన్ని కాపాడుకుంటూ వస్తున్నానని కార్యకర్త సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని‌అన్నారు.తన రెండే కోరికలు ఉన్నాయని ఒకటి కష్టకాలంలో పార్టీని నమ్ముకుని తన వెంట నడిచిన కార్యకర్తలకు న్యాయం చేయటం, రెండవది ఉదయగిరి నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి సాధించడంఈ కోరికలు నెరవేరేవరకు తాను నిద్రపోనని అన్నారు. మీ అందరి ముందు నేను ఒక చిన్న మొక్క అని నేడు ఆ మొక్క పెరిగి పెద్దది మహావృక్షంగా మారి ఫలాలు అందించే సమయానికి నా కార్యకర్తలు నా ప్రజలు కాకుండా ఎవరో తింటారంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్టానం తన మాట మీద తన మీద గౌరవం ఉంచుతుందని నూటికి నూరు శాతం అభ్యర్థి నేనేననిఆయన స్పష్టం చేశారు. పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ బుల్లినేని వెంకట రామారావును తప్ప మరో వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించే అవకాశం లేదని తెలిపారు కార్యకర్తలు ప్రజలు నిరుత్సాహానికి గురి కావద్దని బొల్లినేని రామారావు ఉదయగిరి నియోజకవర్గానికి కాబోయే శాసనసభ్యులు అని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుపొందే స్థానం ఉదయగిరి అని అలాంటి స్థానాన్ని చేయి జార్చుకోలేమని బొల్లినేని అభ్యర్థిని ఆయన అన్నారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా కార్యకర్తల కోసం తరలివచ్చి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆయన కరోనా బారిన పడి ఇబ్బందులు పడ్డారని అలాంటి మహోన్నతమైన వ్యక్తి బొల్లినేని వెంకట రామారావు వెంట నడవడమే తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. 300 మంది కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పంపితే1500 మంది కార్యక్రమానికి రావటంకేవలం రామారావు మీద అభిమానమేనని ఆయన తెలిపారు. మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు అతి తక్కువ సమయం ఉందనిఈ లోపునే బిసి,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సదస్సులు కూడా నిర్వహించాలని సూచించారు. బొల్లినేని వెంకట రామారావు నాయకత్వాన్ని తామ మనస్ఫూర్తిగా బలపరుస్తున్నామని ఎవరు ఎన్ని చెప్పినా తమ నాయకులు రామారావు మాత్రమేనని ఆయన నాయకత్వాన్ని బలపరిచేందుకు ఏమి చేయడానికైనా సిద్ధమేనని అన్నారు. సభకు వచ్చిన కార్యకర్తలందరూ బొల్లినేని నాయకత్వం లోనే తాము పని చేస్తామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలోసభ అధ్యక్షులుగామండల పార్టీ అధ్యక్షులు, బయన్న, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్రియాజ్,మాజీ ఏఎంసీ చైర్మన్లుమధుసూదన్ రావు,దంతులూరి వెంకటేశ్వర్లు,దుత్తలూరు మాజీ జెడ్పిటిసిచీదర్ల మల్లికార్జున,దుత్తలూరు మాజీ ఎంపీపీ రవీంద్ర సయ్యద్ సజీల్, సందాని, నల్లిపొగు రాజ, నరసింహ, శివ, అంబటి మస్తాన్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# హక్కులకై పోరాడుతున్న యువ రైతు హత్యకు బిజేపి బాధ్యత వహించాలి



**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎం ఎస్ పి హామీని నిలబెట్టుకోవాలని పండించిన పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వాలని,విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని ,రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిల్లి సరిహద్దులో ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస-్తున్న రైతులపై కేంద్ర బిజేపి ప్రభుత్వం పైశాచిక దాడులు సరికావని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ డిల్లి రైతు పోరాటంలో భాగంగా పంజాబ్ సరిహద్దులో యువ రైతు శుభకరన్ సింఘ్ పై పోలీసు తుపాకీ తూటాలతో హత్య చేయడం పాశవిక చర్య అన్నారు. అన్నం పెట్టే రైతులపై నిర్బంధాలు మోపడం అప్రజాస్వామిక చర్య అన్నారు.పోరాడుతున్న రైతులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలి కాలి ఇలా హత్యలు చెయడం ఫాసిజాన్ని తలపిస్తుందన్నారు. రైతు హత్యపై సమగ్రవిచారణ జరిపి హర్యాన ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. లేని పక్షంలో రైతు ఉద్యమం తీవ్ర స్థాయిలో కొనసాగుతుందన్నారు.

# ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శ





ఏ ఎస్ పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు సి హెచ్ మోహన్ రెడ్డి ల తండ్రిగారు చిట్టమూరు దశరథరామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఏఎస్ పేటకు వచ్చిన సందర్భంగా రమణారెడ్డి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. సంతాపం సానుభూతి తెలిపారు. అలాగే ఏ ఎస్ పేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొల్లా సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘ వైసిపి నాయకులు ఏ ఎస్ పేట పంచాయతీ వార్డు సభ్యులు కొల్లా వెంకటేశ్వర్లు ను పరామర్శించారు. సంతాపం ,సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళ పల్లి రాజేశ్వరమ్మ, కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, మాజీ ఎంపీటీసీ షబ్బీర్ భాష, పి ముజీర్, జాకీర్, పఠాన్ ఖాదర్ , శ్రీనివాసులు రెడ్డి,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అభినయ గేయాలు,తెలుగు పద్యాలు రాగయుక్తంగా పాడేట్లు చూడాలి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేకూరుపల్లి,జి.అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ఈరోజు నుండి జరుగుతున్న నిర్మాణాత్మక మూల్యాంకనం 4 పరీక్షలను పరిశీలించి తదుపరి అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలిస్తూ తెలుగు గణిత విషయములందు విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. నల్లబల్లపై విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలిస్తూ పెంచడం,భాగించడం ప్రక్రియలలో విద్యార్థుల సామర్థ్యాలు చాలా మెరుగ్గా ఉన్నవని ఉపాధ్యాయులను అభినందించారు. అభినయ గేయాలను పద్యాలను విద్యార్థులు రాగయుక్తంగా పాడే విధంగా ఉపాధ్యాయులు రాగయుత్తంగా అభినయ గేయాలు పద్యాలు అభినయంతో రెండు మూడు సార్లు



పాడి విద్యార్థులకు వినిపించి తదుపరి విద్యార్థులు రాగయుక్తంగా అభినయంతో పాడే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎల్ బాబు, విజయకుమార్, ఫణి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బోసిపోయిన ఉదయగిరి బస్టాండ్




ఉదయగిరి ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి శుక్రవారం జనాలు ఎవరూ రాకపోవటం తో ఒక్కసారిగా బోసిపోయింది. మధ్యహానం ఉదయగిరి బస్టాండ్ చుసిన ఎవరికైనా కర్ఫ్యూ విధించారా!అన్న అనుమానం కలుగుతుంది. అతి చిన్న బస్టాండ్ సెంటర్ ను కలిగి ఉన్న ఉదయగిరి లో 50 మంది జనాలు సెంటర్లో ఉంటే ఎంతో మంది జనాభా ఉన్నట్టు అనిపిస్తుంది. కానీ ఎవరు లేకుండా బోసిపోవడం వెనక ఉన్న అసలు కథ అధిక ఉష్ణోగ్రత నమోదు కావటమే.

# చంద్రబాబు గీసినగీత దాటను !

## -బొల్లినేని వెంకట రామారావు.




నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :చంద్రబాబు గీసిన గీతను దాటనని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఉదయగిరి పట్టణంలోని ఆర్కే ఫంగ్షన్ హాల్ నందు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు కార్యకర్తలను ఉద్దేశించి ఉద్రేకపూర్వకంగా ప్రసంగించారు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం ఉదయగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసినప్పుడు కూడా నేనే అన్ని కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ఇప్పటికి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తానే అభ్యర్థినని అన్నారు తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పైన తనకు విశ్వాసం ఉందని తానే అభ్యర్థిగా రంగంలో ఉంటానని ఆయన అన్నారు. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనను పొలిమేర దాటి రానివ్వరని అన్నారని తాను ఇప్పుడు పట్టణంలోనే ఉన్నానని దమ్ముంటే రమ్మని కార్యకర్తల సమక్షంలో సవాల్ విసిరారు తనపై రాజగోపాల్ రెడ్డి ఏరికోరి ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే తన ముందుకొచ్చి మాట్లాడలన్నారు మరోనేత మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్ మాట్లాడుతూ బొల్లినేని రామారావు శాసన సభ్యుడిగా ఉన్న పదవికాలంలో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దరన్నారు వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి బొల్లినేని రామారావు మీద అవాక్కులు చవాకులు విసురుతున్నారని అది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా అటువంటి ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెప్తారన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యనేతలతో పాటు అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బయటపడ్డ బాల్య వివాహం

### అధికారుల మొద్దు నిద్ర
### తల్లిగా మారిన బాలిక



ఉదయగిరి ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :అధికారుల ఉదాసీనత మరోసారి బయటపడింది, అభం శుభం తెలియని అమాయకపు బాలిక తల్లిగా మారింది చదువుకోవాల్సిన వయసులో బలవంతపు బాల్యవివాహం ఆ బాలికకు శాపంగా మారింది. కుటుంబ విభేదాలతో బాల్య వివాహ విషయం బయట ప్రపంచానికి తెలిసింది. వివరాల్లోకి వెళితే ఉదయగిరి మండలం కొండాయపాలెం పంచాయతీ లో గల వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన గడ్డం భవాని అనే బాలిక గత ఏడాది 8వ తరగతి చదువుతుండగా భవాని మేనత్త కుమారుడికి ఇచ్చి బంధువులు గ్రామస్తులు బలవంతపు పెళ్లి చేశారు. బాలికను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని పెళ్లి కొడుకు ఈ వివాహం నాకు వద్దు బాబోయ్ అంటూ మొండికేసినా కూడా గ్రామ పెద్దలు బంధువులు అమ్మాయి తల్లిదండ్రులు కలిసి దేవాలయం దగ్గరికి ఈడ్చి పెళ్లి మరి పెళ్లి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక ఒక బాబుకు జన్మనివ్వగా మళ్లీ మూడో నెల గర్భవతిగా ఉంది. అయితే బాలిక పట్ల అనుమానం పెంచుకున్న భర్తపంచాయతీకిరావడంతోవిషయం కాస్త బయటకు వచ్చింది. ఏడాది క్రితం వివాదాస్పదంగా జరుగుతున్న బాల్య వివాహం ఆ గ్రామ విఆర్ఓ కు కానీ, వీఆర్ఏ కు కానీ, ఆ గ్రామ ఆశా వర్కర్ కు కానీ, అంగన్వాడీ కార్యకర్తకు కానీ, పంచాయతీ కార్యదర్శి కానీ తెలియకుండా జరగలేదు. ప్రజల పట్ల బాధ్యతగా ఉండవలసిన అధికారులే మొద్దు నిద్ర పోతున్నారు అనటానికి ఈ సంఘటనే సాక్ష్యం. పోలీసులకు విషయం తెలిసినా కూడా గ్రామ పెద్దల మాట కాదనలేక పోలీసులు మౌనం పాటించారని అందువల్ల పెళ్లి జరిగిపోయిందని ఇప్పుడు భార్యాభర్తల మధ్య గొడవలు బాల్య వివాహం విషయం బయట ప్రపంచానికి తెలియజేశాయని గ్రామస్తులు కొందరు అంటున్నారు. ఈ ఉదంతం పై జిల్లా భవిష్యత్తులో ఇలాంటి అరాచకాలు బాల్వివాహాలు జరగకుండా ప తిష్ట చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలక బృందం




పీలేరు, వాస్తవ తెలంగాణ :ఫిబ్రవరి 23:పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సామర్థ్యం భేష్ అని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ రామకృష్ణ అన్నారు. లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ (అభ్యసనాభివృద్ధి కార్యక్రమం)లో భాగంగా విద్యాశాఖ రాష్ట్ర పరిశీలక బృందం డాక్టర్ రామకృష్ణ నేతృత్వంలో బృంద సభ్యులు కే.రాజేంద్ర ప్రసాద్(గణితం పరిశీలికులు), జి.సి నాగప్ప (తెలుగు పరిశీలకులు),డి.బాబా సాహెబ్(సోషల్ పరిశీలకులు) శుక్రవారం పీలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. వీరు 6,7,8వ తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు, విద్యార్థుల కనీస పఠనా సామర్థ్యం, ఉపాధ్యాయుల బోధనా అంశాలు, భాషా నైపుణ్యం రికార్డులను పరిశీలించారు. పరిశీలన అనంతరం రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ఎస్.రామకృష్ణ పాఠశాల బోధన సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూ తమ పరిశీలనతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, చురుకుదనం సంతృప్తికరంగా ఉందని కితాబిచ్చారు. తరగతి గదిలో వెనుక బడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు చేపట్టాల్సిన బోధన, కార్యాచరణ ప్రణాళిక గురించి రివ్యూ మీటింగ్లో వివరించారు. విద్యార్థులకు సహ పాఠ్యాంశాలైన నైతిక విలువలు, పచ్చదనం పరిశుభ్రత, డ్రాయింగ్, పెయింటింగ్, చేతివ్రత తదితర అంశాలలో తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఇంకా బోధనా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. చివరగా పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశీలక బృందానికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పై కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జి నటరాజ, ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, ఎంఈఓ-2 పద్మావతమ్మ, సి.ఆర్.పి మురళీధర్ రాజు, పాఠశాల బోధన సిబ్బంది ఆర్.శిరీష (గణితం), శశిదేవి (తెలుగు), ముని వెంకట్రామయ్య, లీలావతి (సాంఘిక శాస్త్రం), మోద్దీన్ భాష, వై.రమణారెడ్డి,పి.షరీఫ్ ఉన్నిసా, బి.రాజన్న, సురేష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మురళి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయండి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక శ్రీశక్తి భవనం నందు శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలతో శిక్షణ కార్యక్రమం ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు నాలుగు ఐదు న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య ఐసిడిఎస్ సిడిపిఓ పచ్చవ లావణ్య కోరారు అంగన్వాడి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. మండలంలోని 34 51 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని సూచించారు

# ప్రజల ప్రయోజనం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :పేద ప్రజల ప్రయోజనం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని జెడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు అన్నారు మండలంలోని అప్పసంద్ర గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో డి ఈశ్వరమ్మ డాక్టర్ వినీత ఆరోగ్య విద్యాధికారి వెంకటసుబ్బయ్య సిహెచ్ శివకుమారి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు




# వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధికి అభినందనల వెల్లువ



మగ్ధూమ్ భాయ్ కి శాలువా కప్పి సన్మానిస్తున్న స్థానిక మైనారిటీ నాయకులు.


గూడూరు, వాస్తవ తెలంగాణ : వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్ మొహిద్దీన్ ను ఆ పార్టీ అధినేతలు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక దర్గావీధిలో ఉన్న మైనారిటీ కార్యాలయంలో గూడూరు మైనారిటీ నాయకులు మగ్ధూమ్ మొహిద్దీన్ కు శాలువా కప్పి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ మైనారిటీ సెల్ పట్టణాధ్యక్షులు షేక్ జహీర్, పార్లమెంటు నియోజకవర్గ నాయకులు జీ. జలీల్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకు మగ్దూమ్ మొహిద్దీన్ నిస్వార్ధ సేవలందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగనన్నకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాయ్ కి, నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కి, వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ వి. ఖాదర్ బాషాకి మగ్ధూమ్ భాయ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మగ్ధూమ్ ను సన్మానించిన వారిలో షేక్ జహీర్, జీ. జలీల్, బాబు, అల్తాఫ్, అర్షద్, యస్థాని, షాకీర్, కరీముల్లా తదితరులు

# ఉదయగిరిలో బిఎల్వోలతో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమావేశం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని బిఎల్ఓ లతో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోలు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండాలన్నారు వారి పరిధిలో 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటు నమోదు చేయించాలన్నారు పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు

# చేవెళ్లలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న హర్యా (40) హత్యకు గురయ్యాడు. దుండగులు అతడిని హత్య చేసి సబ్ స్టేషన్ ఫోన్, పర్సనల్ ఫోన్లు తీసుకుని పారిపోయారు. మృతుడు శంకర్పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన హర్యా ఆలూరు సబ్ స్టేషన్ లో రెండేళ్లుగా ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మోకిల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రామన్నపేట మండల ప్రజలకు విజ్ఞప్తి

**ఎస్ఐ పీ మల్లయ్య**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : సమ్మక్క- సారలమ్మ జాతరకు వెళ్ళే భక్తులు వీలైనంత వరకు మీ ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు ఉంచకండి. విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకొండి. లేదా బ్యాంకులలో భద్రంగా దాచిపెట్టుకొండి.ఇంటి నుండి బయట ప్రదేశాలకు వెళ్ళేటపుడు మీ చుట్టుపక్కల ఇంటి వారికి చెప్పి వెళ్ళండి. అలాగే స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వండి. ఇంటి ముందు రూమ్ లో లైట్ ఆన్ చేసి వెళ్ళండి. ఇంటి ముందు చెప్పులు విడిచిపెట్టి ఉంచండి. మీ ప్రాంతంలో అపరిచిత వ్యక్తులు సంచరించినా, కొత్త వ్యక్తులు నివసిస్తున్న పోలీసులకు సమాచారం అందించండి. నెంబర్ ప్లేట్ లేని వాహన దారులు, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి. రాత్రి పూట ఆరు బయట గానీ, డాబా పైన కానీ నిద్రించకండి.ఇంటి తాళం చెవి జాగ్రత్తగా దాచిపెట్టుకొండి. బంగారు ఆభరణాలు మెడలో ధరించినపుడు జాగ్రత్త వహించండి. చీర కొంగుతో బయట వ్యక్తులకు కనపడకుండా ఉంచుకోండి.బస్సుల్లో, ఆటోలో, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి. దొంగతనాలు కాకుండా పోలీసులతో పాటు పౌరులుగా మీరు కూడా ముందస్తు జాగ్రత్తలు వహించండి. మీ గ్రామంలోని యూత్ సభ్యులను రాత్రి గస్తిలో పోలీసులతో పాటు తిరిగి మీ గ్రామ శ్రేయస్సుకు భాధ్యత వహించేలా చూడండి.ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100 కి కాల్ చేయండి. లేదా రామన్నపేట పోలీస్ స్టేషన్ 8712662809,కి లేదా ఎస్ ఐ 8712662487కి ఫోన్ చేసి సమాచారం పోలీస్ స్టేషన్ కి తెలపగలరు




# నిరుద్యోగులు జాబ్ మేలను సద్వినియోగం చేసుకోవాలి



## కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :నల్ల గోండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 25 ఆదివారం రోజున నిర్వహిస్తున్న జాబ్‌మేళా ద్వారా సుమారు 5వేల మంది నిరుద్యోగులకు 65 పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# వినియోగదారులకు నిరంతరం కరెంటు సప్లై చేయడానికి సహకరించండి



కూసుమంచి వాస్తవ తెలంగాణ:వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలి కూసుమంచి ఏడిఈ కోక్యా నాయక్

కూసుమంచి సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని కూసుమంచి ఏడీఈ బీ. కోక్యానాయక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సబ్ డివిజన్ పరిధిలోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం కూసుమంచి, పాలేరు, బచ్చోడు, సబ్ స్టేషన్ల పరిధిలోని ఏఈలు విద్యుత్ శాఖ సిబ్బందితో విద్యుత్ సరఫరాపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించిందని, దాని అనుగుణంగా క్షేత్రస్థాయిలోని అధికారులు సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలో వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, వ్యవసాయానికి గాని, మంచినీటి సరఫరాకు గాని, గృహ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు ఇందుకోసం క్షేత్రస్థాయిలోని అధికారులు పటిష్టమైన ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్‌లను తరచూ పరిశీలించడం ద్వారా అంతరాయం కలగకుండా చూడాలన్నారు. విద్యుత్ మారమ్మతులకు సంబంధించి ఒక సమయం కేటాయించి ఎల్ సి తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని

# ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా



**టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ఝరాసంగం మండలం పరిధిలో బర్దిపూర్ గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా మరియు జిల్లా కలెక్టర్ క్రాంతి మరియు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ మరియు మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ రావు పటేల్, మండలం పరిధిలో సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాడ్గే బాబా జీవిత చరిత్ర సమాజానికి ఆదర్శం

**ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం సంత్ గాడ్గే బాబా 148వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంత్ గాడ్గే బాబా కులం లేని మానవత్వాన్ని కలిసిమెలిసి జీవించటానికి మన దేశంలో ఎక్కడ ఏ గ్రామానికి వెళ్లిన గ్రామాన్ని శుభ్రపరచి గ్రామ ప్రజలందరికీ తెచ్చి భజన కీర్తన ద్వారా



మద్యాన్ని దూరం చేయాలని, జియో హింస చేయకూడదని, విద్య బలోపేతానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో భీమసేన మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, బక్షి రామ్,ఓంకార్,తదితరులు

# సూర్యాపేట రూరల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 23 (సుధీనం న్యూస్) :సూర్యాపేట రూరల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ మినిస్ట్రీ చర్చి శాంతినగర్లో నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు దానియేలు అధ్యక్షతన జరిగింది. ఎన్నికల్లో 100 మంది పాస్టర్లు పాల్గొన్నారు. మండలంలో ఉన్న పాస్టర్లు ఫిబ్రవరి,21వ తారీకున ప్రెసిడెంట్ మరియు ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్, కు నామినేషన్లు వేశారు. అని జిల్లా ఎలక్షన్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ సాయిని జాకబు అన్నారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రేవ రెండు,డాక్టర్ మామిడి శ్యామ్ సన్, జిల్లా ఎలక్షన్ చైర్మన్ డాక్టర్ సాయిని జాకాబు, పట్టణ గౌరవ సలహాదారు బ్రదర్ మీసాల ప్రభుదాస్ కమిటీ సభ్యులను ప్రకటించారు. నూతన కమిటీకి పత్రాలను అందజేశారు. సూర్యాపేట రూరల్ మండల గౌరవ అధ్యక్షులుగా పూజర్ల యేసు రత్నం, పాస్టర్ మోజస్, గౌరవ సలహాదారు పలస సజీవ, మరియు ఫాదర్ ఇ న్నారెడ్డి, అధ్యక్షులు గుగులోతు సోలోమన్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి రాజు, వైస్ ప్రెసిడెంట్ మాలి జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నాటి ప్రభుదాసు, సహాయ కార్యదర్శి మిద్దె హెబ్రోన్ రాజు,కోశాధికారి తడకమల్ల ప్రవీణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కేశవరపు కిరణ్ కుమార్, గుగ్గిళ్ళ చారి,ని కమిటీ సభ్యులుగా ప్రకటించారు. సూర్యాపేట రూరల్




మండలం అధ్యక్షుడిగా మమ్ములను నియమించి మాకు ఇంత మంచి బాధ్యతలు పెట్టిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపినారు, మమ్ములను గౌరవించి ఈ మంచి బాధ్యతలను అప్పగించిన ఫెలోషిప్ కు కట్టుబడి ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూర్యాపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోక యేసురత్నం. వైస్ ప్రెసిడెంట్ జలగం పీటర్ బాబు, ప్రధాన కార్యదర్శి సాల్మన్ లింగా నాయక్,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజ్, ప్రధాన కార్యదర్శి కేశవరపు కర్ణాకర్, సహాయ కార్యదర్శి ఎజ్రా,పెన పహడు మండల అధ్యక్షులు టి రాజారత్నం, ఆత్మకూరు మండల అధ్యక్షుడు సల్వాది సత్య ప్రకాష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి డి రాజారత్నం,కొండ లాజరు, వరికుప్పల మత్తయి, దామర్ల జోసెఫ్,శ్యాంప్రసాద్, జార్జి,తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన.

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : హర్యానాలో బిజెపి ప్రభుత్వ క్రౌరత్వానికి యువరైతు సుబ్ కరణ్ సింగ్ బలి కావడం బాధాకరమని అఖిలపక్ష రైతు సంఘాలు అన్నాయి.సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా చింతలపూడి బోసు బొమ్మ సెంటర్లో అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. రైతాంగం అంతా నల్ల రిబ్బన్లు ధరించి నల్ల జెండాలతో నిరసన తెలిపారు.ఈ బ్లాక్ డేని ఉద్దేశించి సిపిఐ సీనియర్ నాయకులు ఎం. వసంతరావు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే .శ్రీనివాస్ , ఏఐ కె కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.రంగనాథ్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. సోమశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత. కృష్ణలు మాట్లాడుతూ యువరైతు మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించాలని చలో ఢిల్లీ రక్తసిక్తం కావడానికి కేంద్రంతో పాటు హర్యానాలోని బిజెపి ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు మెరిన్ కోసం బిజెపిని గద్దె దించి ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు కనీసం మద్దతు ధర చట్టం కోసం రైతులు పోరాడుతుంటే వారిపై బుల్లెట్లు బాస్ గోలాలతో విరుచుకుపడతారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వాలు తీరును ఖండించారు తక్షణం రైతులతో చర్చలు జరిపి కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ నిర్బంధాలు ఎన్ని చేసినా రైతాంగ హక్కుల కోసం స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు కోసం దేశవ్యాప్త రైతాంగ ఉద్యమంలో రైతాంగం అంతా పాల్గొనాలన్నారు చలో ఢిల్లీ రైతాంగ ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ధమాకాండపై ఈ రాష్ట్రంలో ఉన్న జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ స్పందించాలన్నారు లేనిపక్షంలో బిజెపి కి కొమ్ముకాస్తున్న ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ బ్లాక్ డే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్ వి. సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల. గురవయ్య, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నత్త. వెంకటేశ్వరరావు,బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి.బాబు ,రైతు సంఘం నాయకులు జంగా.రామచంద్రారెడ్డి, తక్కిలపాటి. ప్రసాద్, ఎస్ కే జానీ, తాడిగడప.మాణిక్యాలరావు , శ్రీరంగ నిలయం.మాధవరావు, చాపలమడుగు.సత్యనారాయణ, వంకాలపాడి. ఆదినారాయణ, ఉలవ. రాఘవ,నల్లి. రామచంద్రరావు, చింతలపూడి ఎత్తిపోతల పథకం నాయకులు చిట్లూరి.అంజిబాబు, రామకృష్ణారెడ్డి ,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# చింతలపూడి ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి.

చింతలపూడి ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :చింతలపూడి ఎత్తిపోతల పథకం భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం చింతలపూడిలోని గురుభట్ల గూడెం రోడ్డులోని చిట్లూరి అంజిబాబు ఇంటి వద్ద చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల సమావేశం నిర్వహించారు. న్యాయమైన పరిహారం కోసం ఉద్యమం చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చిన 5 సంవత్సరాల లోపు భూసేకరణ భూములలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోతే ఆ భూములు తిరిగి రైతులకు అప్పగించాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ సేకరణ కోసం 2015,2016 లలో నోటిఫికేషన్ ఇచ్చారని 7 ఏళ్లు కావస్తున్నా రైతులకు పరిహారం ఇవ్వలేదని కాబట్టి ఆ నోటిఫికేషన్లు రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇచ్చి ప్రవేట్ మార్కెట్ విలువ ప్రకారం పట్టిసీమ ఎత్తిపోతల పథకం తరహాలో రైతులకు పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో రైతులు న్యాయమైన పరిహారం కోసం ఉద్యమం చేయగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి గడిచిన 5 సంవత్సరాల కాలంలో కనీసంగా కూడా పట్టించుకోలేదన్నారు. రైతుల భూములను రెవెన్యూ రికార్డుల్లో బ్లాక్ లిస్టులో పెట్టివేయడంతో కుటుంబ అవసరాల రీత్యా అమ్ముకోలేక ఇటు ప్రభుత్వ పథకాలు,పంట రుణాలను పొందలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోరాట కమిటీ అధ్యక్షులు ఖాదర్ బాబు రెడ్డి,చిట్లూరి అంజి బాబు గోలి రామకృష్ణారెడ్డి, చిలుకూరి శ్రీహరి రెడ్డి, వనమాల రాంబాబు, కొనకళ్ళ కృష్ణమూర్తి, ఎంఎస్ఎన్ కుమార్, గుమ్మల్ల బాబురావు, చీకటి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు ఆర్వీఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై పుష్పరాజ్ ను కలిసిన గ్రామస్థులు




నర్సాపూర్,వాస్తవ తెలంగాణ // పెద్దచింతకుంట మాజీ సర్పంచ్ శివకుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు లు నర్సాపూర్ కు నూతనంగా వచ్చిన ఎస్సై పుష్పరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి శుభాకంక్షలు తెలిపారు. వీరితోపాటు గ్రామస్థులు భిక్షపతి గౌడ్, ప్రసాద్, నాగభూషణం, విష్ణు, ఆంజనేయులు చారి, మల్లేశం, విజయ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజనేయ స్వామికి కాటా ప్రత్యేక పూజలు



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలోని బిహెచ్ఐఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయ సభ్యులు ఆయనను ఘనంగా కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు కాలనీవాసులు స్థానికులు పాల్గొన్నారు.

# నూతనంగా బదిలీపై వచ్చిన మల్లారెడ్డి కమిషనర్ ను సన్మానించిన ఖేడ్ మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కమిషనర్ గా పనిచేసిన మల్లారెడ్డిని బెల్లంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా బదిలీపై వెళ్లగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ కమిషనర్ గా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసిన జగ్జీవన్ ను బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు నారాయణఖేడ్ మున్సిపాలిటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జగ్జీవన్ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అధికారులు శానిటేషన్ శ్రీనివాస్ సత్యనారాయణ పలువురు సిబ్బంది కలిసి పూలమాలు శాల తో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ : నీలం సాయి కుమార్



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలం పాలాట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేసిన నీలం సాయికుమార్ చిన్నపిల్లలకు చిన్న వయసులోనే పోషక పదార్థాలు, ఫ్రూట్స్ లో ఎక్కువ పోషక విలువలు కలిగే వాటిని ఎక్కువగా తినిపించాలి అప్పుడే వారి ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఎరువగూడ వాసి మృతి



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ఎరువగూడ గ్రామానికి చెందిన కుసుమగళ్ళ వెంకటేష్ (31) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. 22వ తేదీ గురువారం రాత్రి పల్సర్ బైక్ పై మన్ సాన్ పల్లి గ్రామంలో జరిగిన డిన్నర్ కి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఫతేపూర్ బ్రిడ్జి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి భార్య స్వాతి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఎన్ని కేసులు పెట్టినా కెమికల్ పరిశ్రమపై నా పోరాటం ఆగదు :అశోక్ సాదుల

శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ అనే కెమికల్ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. తీన్మార్ మల్లన్న టీం క్యూ న్యూస్, 99 టీవీ న్యూస్ మీడియా మిత్రులు నన్ను సంప్రదించగా ఈరోజు మీడియా మిత్రులతో కలిసి కంపెనీ వద్దకు వెళ్లి నేను మాట్లాడే వీడియోలు తీస్తుండగా ఈ ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీ యాజమాన్యం నాపై కేసులు పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేసి నన్ను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. అంతలోనే స్థానిక శివ్వంపేట ఎస్సై అశోక్ సాదుల కు ఫోన్ చేసి ఈ కెమికల్ పరిశ్రమ యాజమాన్యం నీపై ఫిర్యాదు చేశారని తెలియజేయడం జరిగింది. ఇలాంటి భయభ్రాంతులకు ఎప్పుడు కూడా అశోక్ సాదుల బెదరను, ఆదరను అని నాపైన ఎన్ని కేసులు పెట్టిన ఎంత భయభ్రాంతులకు గురిచేసిన కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని నిలిపివేయాలని పోరాటం ఆగదని తెలియజేశారు.



## సోలక్ పల్లికి వచ్చిన దుబ్బాక మాజీ ఎమ్మెల్యే



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల బిజెపి అధ్యక్షుడు సోలక్ పల్లి వార్డు సభ్యుడు కొత్త కాపు జగన్ రెడ్డి గురువారం దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సోలక్ పల్లిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మండలంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను జగన్ రెడ్డి రఘునందన్ రావుకు వివరించారు.

## వ్యవసాయ అధికారి తీరుపై రైతుల ఆగ్రహం




జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:ఉదయం 11 గంటలైన కూడా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం మూసి ఉండడం పై జిన్నారం మండల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ పనుల నిమిత్తం అధికారిని కలవడానికి వచ్చిన రైతులకు మండల వ్యవసాయ అధికారి జాడ లేకపోవడంతో ఎండలో పడిగాపులు పడుతూ ఆందోళన వ్యక్తం చేశారు. సమయపాలన లేని మండల వ్యవసాయ అధికారిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:కంటోన్మెంట్ శాసనసభ్యురాలు లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురిగా. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న లాస్య నందిత మరణం బిఆర్ఎస్ పార్టీకి, కంటోన్మెంట్ ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ఏ.ఓకి వినతి పత్రం



ఆర్మూర్ ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్టీ గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని ఆర్డీవో ఆఫీస్ ఏ.ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ.ఆర్మూర్ పట్టణంలోని ఎస్టీ హాస్టల్ నిర్మించాలని గత ప్రభుత్వ ఎమ్మెల్యేలను కూడా కలవడం జరిగిందన్నారు. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ సమస్య పరిష్కారం కాలేదని చెయ్యలేదని అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఎస్టీ గర్ల్స్ హాస్టల్ లేకపోవడంతో ఎస్టీ విద్యార్థులు చదువుకు దూ-రమయ్యే పరిస్థితి ఉందని అన్నారు ఎస్టి వర్గం నుండి విద్యార్థులు చదువుల కోసం పట్టణాల వైపు చూస్తున్న తరుణంలో ఎస్టీ విద్యార్థులకు హాస్టల్లో అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఎదురవుతుందని అన్నారు ఆర్మూర్ పట్టణంలో బీసీ హాస్టల్ లో ఎస్సీ హాస్టల్లో లిమిట్స్ సీట్లు ఉండడంతో ఎస్టీ విద్యార్థులకు అవకాశాలు కొసరుగానే మిగిలినయని తెలిపారు 2024 సంవత్సరానికైనా ఆర్మూర్ పట్టణంలోని ఎస్టీ గర్ల్స్ హాస్టల్ ని నిర్మించాలనిపై అధికారులకి తెలియజేయాలని ఆర్డీవో ఆఫీస్ ఏ.ఓ సార్ ని కోరడం జరిగింది అని అన్నారు ఈ విద్యా అకాడమికైనా ఆర్మూర్లో ఎస్టీ హాస్టల్ ఏర్పాటు చేయాలని లేనియెడల భవిష్యత్తులో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చవిచూడక తప్పదని ప్రభుత్వాన్ని అధికారులని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు జవహర్ సింగ్. నాయకులు అభిషేక్

## ఇష్టారాజ్యంగా శంషాబాద్ తహసిల్దార్ నాగమణి పనితీరు...

- ఇష్టం ఉంటే రిజిస్ట్రేషన్ చేస్తాం, లేకపోతే లేదు.
- మేము చేస్తే ఒప్పు, మిగతా వాళ్ళు చేస్తే తప్పు.
- బడా నేతలు ఎంత ఆలస్యంగా వచ్చిన రిజిస్ట్రేషన్ చేస్తాం.
- ఎమ్మార్వో తీరుతో తగ్గుతున్న రిజిస్ట్రేషన్లు.
- ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వాళ్ళపై చిన్నచూపు.
- ఎమ్మార్వో ను బదిలీ చేయాలనీ, రిజిస్ట్రేషన్ దారుల డిమాండ్.
- నిత్యకృత్యంగా ఇలాంటి సంఘటనలు.



శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్: శంషాబాద్ మండల తహసిల్దార్ నాగమణి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నా ఇష్టం ఉంటే రిజిస్ట్రేషన్ చేస్తాం, లేకపోతే చెయ్యం అనే రీతిలో తహసిల్దార్ వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు రిజిస్ట్రేషన్ దారులు స్లాట్ బుక్ చేసుకుని 12:30 గంటలకు, అంటే గంటన్నర ఆలస్యంగా రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వెళ్ళగా, మీరు టైంకు రాలేరు కాబట్టి నేను రిజిస్ట్రేషన్ చేయను అని మండల ఎమ్మార్వో నాగమణి చెప్పి పంపారు. ఆరోజు కేవలం నాలుగో ఐదు రిజిస్ట్రేషన్ లో మాత్రమే ఉన్నాయి, మేము వెళ్ళినప్పుడు రిజిస్ట్రేషన్ కోసం ఇంకా వేరే వాళ్ళు కూడా ఎవరు లేరు, తహసిల్దార్ ఉద్దేశపూర్వకంగానే రిజిస్ట్రేషన్ చెయ్యలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిసేపటి అందులో ఒకరు వెళ్లి తహసిల్దార్ ను బ్రతిమిలాడగా మూడు గంటలకు రండి అప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తా అని చెప్పి పంపింది. రిజిస్ట్రేషన్ దారులు కార్యాలయం ముందే మూడు గంటల పాటు వేచి చూసి మూడు గంటలకు కార్యాలయం లోకి వెళ్లగా ఫోటోలు తీసుకొని రేపు రమ్మని చెప్పి పంపించేశారు, మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు శంషాబాద్ మండల తాసిల్దార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ దారులు వెళ్ళగా, తహసిల్దార్ నాగమణి ఇంకా రాలేదని వెయిట్ చేయమని అక్కడ సిబ్బంది చెప్పారు. రెండున్నర గంటల పాటు వేచి చూసిన తరువాత, తహసిల్దార్ నాగమణి మధ్యాహ్నం 1:00 సమయంలో కార్యాలయానికి వచ్చి అప్పుడు రిజిస్ట్రేషన్ చేశా-ారు. నిజానికి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి అటు ఇటుగా అర గంట వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని నిబంధనలో ఉన్నాయి. కానీ మానవతా దృక్పథంతో ఇంతకుముందు ఉన్న అధికారులు రిజిస్ట్రేషన్ చేసేవాళ్లు, మిగతా చుట్టుపక్కల మండలాల్లో కూడా స్లాట్ బుక్ చేసుకున్న సమయం కంటే మూడు, నాలుగు గంటలు అటు ఇటు అయినా... మానవతా దృక్పథంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కానీ శంషాబాద్ తహసిల్దార్ కి ఇవేవీ పట్టవని స్పష్టంగా తెలుస్తుందని రిజిస్ట్రేషన్ దారులు అంటున్నారు. గంటన్నర ఆలస్యం అయితేనే రిజిస్ట్రేషన్ చేయని తాసిల్దార్ నాగమణి, మరుసటి రోజు ఉదయం నుంచి 2:30 గంటల పాటు వేచి చూ-సాము, మేము ఎవరిని అడగాలి, ఇదెక్కడి న్యాయం అని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు. రిజిస్ట్రేషన్ దారుల పట్ల ఇంత నిర్లక్షంగా వ్యవహరించిన తహసిల్దార్ ను మేము ఎక్కడ చూడలేదని, పుణ్యానికి చేస్తున్నట్లు ఆమె వ్యవహారతీరు ఉందని, మేము చేస్తే ఒప్పు, మిగతా వాళ్ళు చేస్తే తప్పు అన్నట్లు తహసిల్దార్ వ్యవహారం ఉందని రిజిస్ట్రేషన్ దారులు అంటున్నారు. అదే బడా నేతలు, పలుకుబడి ఉన్న వాళ్ళు, ఖద్దర్ బట్టలు వేసుకున్న వాళ్లు, డబ్బులు ఉన్నవాళ్లు, ఎవరితోనైనా ఫోన్ చేయించి వచ్చిన వాళ్ళకు మాత్రం ఎంత ఆలస్యం అయినా, ఉదయం 11 గంటలకు స్లాట్ బుక్ చేసుకుని సాయంత్రం 4 గంటలకు వచ్చినా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఒక్క సంఘటనే కాదు, నాగమణి శంషాబాద్ తహసిల్దార్ గా భాద్యతలు చేపట్టిన నాటి నుండి ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయని, ఆమె తీరు సరిగా లేదని, రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకునే వాళ్ళు వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శంషాబాద్ తహసిల్దార్ నాగమణి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న కాట,కౌన్సిలర్ చంద్రారెడ్డి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మల్లికార్జున స్వామి కళ్యాణం ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ఆలూరు ఎమ్మెల్యే టిక్కెట్ మంత్రి జయరాంకు ఇవ్వనందుకు పలువురు నాయకులు వైస్సార్సీపీ పార్టీకి రాజీనామా.







**ఆలూరు వైస్సార్సీపీ పార్టీ కొత్త ఇంఛార్జి ప్రవర్తన నచ్చక మనుస్థాపం చెంది పార్టీకి రాజీనామా.**

ఆలూరు ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసిపి మాజీ మండల కన్వీనర్ వీరేష్ మరియు ఇతర వైసీపీ పదవులు అనుభవిస్తున్న పలువురు నాయకులు 10 సంవత్సరాలుగా వైసీపీ పార్టీ సేవలందించి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించి ఐదు సంవత్సరాలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కొనసాగిన గుమ్మనూరు జయరాం కు ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా ఆయనను అవమానపరిచినందుకు మనోవేదన చెంది వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నామని వారు అన్నారు. పది సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి మా ఊపిరిగా వైసీపీ పార్టీ మాకు అండ దండలుగా కొని పార్టీ బలోపేతం కొరకు మా భుజస్కందాలపై మోసి ఎన్నో వేయ ప్రయాసలకు ఓర్చి అవమానాలు భరించి పార్టీ కోసం మేము కృషి చేస్తే ఈరోజు ముందు వచ్చిన చెవులు కన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అంటూ మాపై చిన్న చూపు చూస్తూ మా నాయకుడిని అవమానపరిచినప్పుడు ఆ పార్టీలో మేము కొనసాగిన మాకు మొనగాడ లేదు అని భావించి ఈ దినం అనగా శుక్రవారం ఎంతో బాధతో మేము వైసీపీ పార్టీకి రాజీనామా చేయవలసి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు బి వై రామయ్య, ఈ జిల్లా పరిశీలకుడు రామసుబ్బారెడ్డి రోజు ఆలూరు కు వస్తున్నారే కానీ ఆలూరులో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉంది అనే విషయాన్ని మాత్రం పరిశీలించకుండా వారు వచ్చిన పని చూసుకొని వెనుతిరిగిపోతున్నారు. వారి ప్రవర్తనలో మార్పు వచ్చి పార్టీ విజయం కోసం అందరిని సమన్వయపరచి పార్టీకి పనిచేయాలని ఆదేశిస్తే తప్ప ఆలూరులో వైసిపి పార్టీ విజయవంతం కాలేదని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పార్టీ మనుగడపై శ్రద్ధ ఉంచి వైసీపీ నాయకులందరినీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చి పార్టీ విజయం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నాం. మా నాయకుడు జయరాంకు పార్టీ టికెట్ ఇచ్చి ఆయనపై వచ్చిన సర్వేలను పునరా ఆలోచన చేసి పార్టీ గెలవాలంటే జయరాం బరిలో నిలవాలి కావున పెద్దలు ఈ విషయాన్ని గమనించి మంత్రి జయరాం కి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకి పార్టీ టికెట్ ఇవ్వకుండా అవమానించడమే కాకుండా, కొత్తగా వచ్చినటువంటి పార్టీ ఇంచార్జి విరుపాక్షి మాకు చేసిన అవమానం భరించలేక,పార్టీ జిల్లా పెద్దలు రామయ్య ,పార్టీ పరిశీలకుడు రామసుబ్బారెడ్డి ఈ నియోజకవర్గంలో పార్టీని సర్వ నాశనం చేయడానికి పూనుకున్నారని, వారు చేసే పార్టీ వ్యతిరేక పనులకు మనస్తాపానికి గురై ఈరోజు వైస్సార్సీపీ పార్టీకి రాజినామా చేస్తున్నాము అన్నారు. వైస్సార్సీపీ మండల కన్వీనర్ వీరేష్ ,జేసీస్ మండల కన్వీనర్ బొగ్గుల ఈరన్న,మండల కో కన్వీనర్,ఆలూర్-1 సచివాలయ కన్వీనర్,విద్యాకమిటీ ఛైర్మెన్ హనులమయ్య,అరికేర సచివాలయ కన్వీనర్ కుప్పగంటి మల్లేష్, కురుకుంద సచివాలయ కన్వీనర్ వెంకటేశులు, మొలగవల్లి పార్టీ సీనియర్ నాయకులు గోవింద్,రంగనాథ్,కిష్టప్ప,హొళగుంద వైస్సార్సీపీ మండల కో కన్వినర్ బీరప్ప, హాలహర్వి మండలం గూళ్యం సచివాలయ కన్వీనర్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బలింగ,నిట్రావట్టి పార్టీ సీనియర్ నాయకులు లింగప్ప,సహదేవుడు, అలూరు వార్డుమెంబర్ శ్రీనివాసులు,తదితరులు వైస్సార్సీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెనమలూరు పరిశీలకుడుగా రామ్ సుధీర్ నియామకం



(వాస్తవ తెలంగాణ ) పెడన:పెనమలూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా నియమితులైన పెడన నియోజకవర్గం వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెనమలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమించబడిన వైసిపి నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ ఈరోజు విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మరియు పెనమలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గౌరవ శ్రీ జోగి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో తిరిగి వైసిపి జెండా ఎగరవేసేందుకు అందరం సమిష్టిగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పెనమలూరు మండలం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికార అధికార టిఆర్ఎస్ ని అడ్డం పెట్టుకొని గ్రామములో అరాచకాలు సృష్టించిన మలీడీ వెంకన్న

కూసుమంచి వాస్తవ తెలంగాణ:కూసుమంచి మండలం చేగమ్మ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని గ్రామంలో ఎన్నో అరాచకాలు సృష్టించాడు ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ను అర్ధరాత్రి జెసి బిసహాయముతో తన ఇంటి వాస్తుకు నిర్మాణానికి తరాల నుండి గ్రామంలో ఉన్న పీరుల సావిడిని కూలగొట్టించాడు ముస్లిం సోదరులకు గ్రామంలో ఉన్న కవరిస్తాన్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేపించుకొని తన భూమిలో కలుపుకొని చనిపోయిన వారికి స్థావరం లేకుండాచేశాడు గ్రామ ప్రజల సౌకర్యార్థం నీటి మోటార్ ని తన సొంత పంట పొలానికి మళ్ళించుకుని పంటలు పండించుకుంటున్నాడు సర్వేనెంబర్ 967 నెంబర్ లో ఉన్న ముస్లిం కబరిస్తాను తాను కబ్జా చేసి పండ్ల మొక్కలను నాటినాడు చెరువులో మట్టిని అక్రమంగా 30 లక్షల రూ-పాయలకు అమ్ముకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇన్ని అరాచకాలు సృష్టిస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టి పట్టినట్టే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు ఇట్టి కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు కొండపర్తి సురేష్ మాజీ సర్పంచ్ సీతారాములు బొల్లి కొండ శ్రీనివాస్ మద్దినేని వెంకటేశ్వరరావు చెర్ర శ్రీహరి ఆతుకూరి వెంకన్న బత్తుల నాగేశ్వరరావు అంబాల రామారావు పి వెంకన్న ఎలమంచి బొలికొండ సైదులు గ్రామ ప్రజలు తదితరులు

# శుభ కరణ్ కరణ్ మృతికి కారకు పోలీసులపై కఠిన చర్యలు కావాలి




## – జిల్లా కిసాన్ కాంగ్రెస్

ఖమ్మం వాస్తవ తెలంగాణ :పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో జరుగుతున్న రైతు ధర్నాలో శుభకరణ్ సింగ్ మృతిపై హత్య కేసు నమోదు చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ వచ్చాక రైతుల జీవితాలు దుర్భరంగా మారాయని ఎప్పుడు చూసినా హర్యానా పంజాబ్ ఢిల్లీ సరిహద్దులలో రైతు ఆందోళనలే కనిపిస్తున్నాయని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరే నని ఇకనైనా చర్చల ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి ఆందోళనలను నిలిపివేయాలని కాల్పుల ఘటనలను పునరావృతం కాకుండా చూడాలని అన్నారు రైతు సమస్యలు పరిష్కరించాలని రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధరను కల్పించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పొద్దని.రైతు సమస్యలు పరిష్కరించుకుంటే అక్కడ రైతులకు మద్దతుగా కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లాలో ఉద్యమాలు చేస్తామని ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికలలో రైతులు బిజెపికి తగిన బుద్ధి చెప్తారని రాహుల్ గాంధీ నేతృత్వంలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వెంటనే స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం బాధాకరంగా ఉన్నదని శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న రైతులపై కాల్పులు జరపడం దయ్యర్ దుశ్చర్య ను తలపింప చేస్తోందని అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో మరణించిన శుభకరణ్ సింగ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బోడ తావూరియా నాయక్ చీమల దారి గోపి జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి సన్నీల్ల వెంకటేష్.జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు వి.సైదుల్ నాయక్ వల్లపు శ్రీను యాదవ్. గార్ల రాజశ-శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ సి విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహించాలి





## -డీఈవో దుర్గాప్రసాద్

ఆర్మూర్ ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ డివిజన్ లోని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ ,గురుకుల పా-ఠశాల ప్రధానోపాధ్యాయులు లకు ఆదర్శ పాఠశాల లో మీటింగ్ ఏర్పాటు చేసి డీఈవో పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు విధిగా నిర్వహించాలి బడి బయట పిల్లలను గుర్తించి వారికి "పని ప్రాంత పాఠశాలలు" ఏర్పాటు చేయాలి సి గ్రేడ్ విద్యార్థుల ను ఏ గ్రేడ్ వచ్చేటట్లు కృషి చేయాలి మార్చి 1 వ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలి విద్యార్థులకు లైబ్రేరి పీరియడ్ లో కథల పుస్తకాలు చదివించాలి.అని హెచ్ఎం లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎం సెక్టోరియల్ అధికారులు , ఎంఈఓ రాజ గంగారాం, శ్రీవాస్ రెడ్డి, మోడల్ ప్రిన్సిపల్ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఉచిత యోగా, ప్రాణయామ, విజ్ఞాన శిక్షణ శిబిరం



ఆర్మూర్ ఫిబ్రవరి 23 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని పతాంజలి యోగ సమితి మరియు భారత్ స్వభిమాన్ ట్రస్ట్ ఇందూరు జిల్లా వారి ఆధ్వర్యంలో పరమ పూజ యోగ ఋషి స్వామి రాందేవ్ జీ మహారాజ్ గారి దివ్య ఆశీస్సులతో ఆర్మూర్ లోని నాగలింగేశ్వర ఆలయం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో 01-03-2024 నుండి 10-03-2024 వరకు (పది రోజులు) ఉచిత యోగ ప్రాణయామ విజ్ఞాన శిక్షణ శిబిరం ఉంటుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక రుగ్మతల నుండి విముక్తి పొంది శారీరక మానసిక ఉల్లాసము పొందడానికి ఈ శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ తరగతులకు వచ్చువారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9866413005, 9491345871, 9441433105 సంప్రదించాల్సిందిగా తెలపడం జరిగింది.

# సీ పి ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : సీ పి ఎస్ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేస్తారని పూర్తిగా నమ్ముతున్నాం, తాహేర్ అలి రంగారెడ్డి జిల్లా సి పి యస్ అధ్యక్షులు. రోడ్లు, భవనాలు %ఉ% సినిమాటోగ్రఫీ శాఖామంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐ.టి శాఖా మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ ను కలిసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2004 తరువాత నియామకం ఐన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాలపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తూ ప్రజా పాలనలో క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక,అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని, మరణించిన, పదవీ విరమణ పొందిన సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉదని వెంటనే సి.పి.ఎస్ విధానం రద్దుచేసి ఆయా కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం చేశారు సి.పి.ఎస్ విధానం రద్దు కోరుతూ తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం( తెలంగాణ స్టేట్ కాంట్రి బ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయ్ యూనియన్) ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామని,గత ప్రభుత్వం మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే మా సమస్యలు పరిష్కారిచకుండా ఉద్యోగులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అన్ని రాష్ట్రాల్లో సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసిన విషయం మీకు విదితమే. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నందు సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామి ఇవ్వడం జరిగింది కాబట్టి...... 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకం ఐన దాదాపు 2 లక్షల పైచిలుకు సి.పి.ఎస్ ఉద్యోగ కుటుంబాల ఆకాంక్ష మేరకు ఈ సమస్యను ఉద్యోగులు ఎదుర్కొంటున్న అత్యంత ఆవశ్యమైన సమస్యగా గుర్తించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే రాబోయే ఎం పీ ఎలక్షన్స్ లోపే పాత పెన్షన్ పునరుద్ధ-రణకు కృషి చేయాలని మీ ప్రజాపాలనలో పాత పెన్షన్ పునరుద్ధరణ ప్రకటన కోసం 2 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నారని వివరించి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమల్ల దర్శన్ గౌడ్, సురేందర్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంతి రెడ్డి పంకజ్ రెడ్డి, భక్తవత్సల రవికిరణ్, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాహేర్ అలి, నల్గొండ జిల్లా కోశాధికారి అందుగుల విజయ్, నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ వల్లపుదాసు భూలక్ష్మి జయశ్రీ సక్కుబాయి, విజయ్, రవికిరణ్,స్వర్ణలత,ఆంథోని,పద్మజ, చైతన్య ,పుష్ప సీతారాం వివిధ శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనమంతా జన జాతర

**మేడారం మహా జాతరలో**
**ఇసుకేస్తే రాలనంత జనం**
**అన్ని దారులు మేడారం వైపే**

మేడారం, ఫిబ్రవరి 23: దేశంలోనే రెండవ అతిపెద్ద




జాతర,తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క-సారక్క జాతరకు 2024) భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేదరం భక్తజనసంద్రంగా మారింది. ఉదయాన్నే జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు



దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేదారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేదారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి. ఇప్పటికే సారలమ్మ గద్దెపై కొలువై ఉంది. గురువారం సాయంత్రానికి సమక్క ఆగమనం జరిగింది. ఈరోజు కొలువురిన కమవరం దర్శించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ తమిళసై మరి కొంతమంది మంత్రులు అమ్మవారు దర్శించుకున్నారు దర్శన తదనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని జనవరి నిర్ణయించారని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి మీడియా ముందుండి నడిపిస్తుందని ఒక ప్రోక్తంలో పేర్కొన్నారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి మీడియా తనవంతుగా ఎప్పుడు సహకరిస్తూ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ప్రకటనలో పేర్కొన్నారు

# నూతన బదిలీపై వచ్చిన ఎక్సైజ్ సీఐ ను సన్మానించిన జిల్లా కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు




సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్

:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ డివిజన్ ఎక్సైజ్ డివిజన్ నూతన సీఐగా గురునాథ్ రెడ్డి మరియు ఎస్సైగా కుమారస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజా గౌడ్ గౌరవ నాయకులు నర్సింహ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానూర్ మండలం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజ గౌడ్, రాజు, సాయిలు,కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు వారి బృందం తదితరులు పాల్గొన్నారు

# రైతుల పట్ల కేంద్రం తీరు దారుణం

**రైతు పోరాటానికి సంపూర్ణ మద్దతు**
**సీపీఐ, ఏఐటీయూసీ, వ్య.కా.స**
**మాట్లాడుతున్న సీపీఐ, వ్య.కా.స నాయకులు.**



గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు : రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీరు దారుణమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర పాలకులు అన్నదాతలను తీవ్రవాదులుగా భావిస్తూ దాడులకు పాల్పడడం దారుణమన్నారు. హక్కుల సాధన కోసం శాంతియుత పోరాటం చేస్తున్న రైతులపై విచక్షణారహితంగా రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడంతో యువ రైతు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రూపొందించిన మూడు నల్ల చట్టాలు అన్నదాతల పట్ల శాపంగా మారుతాయన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీల పరం చేసేందుకే కార్పొరేట్ కు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారన్నారు. 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశంలోనే చారిత్రాత్మక రైతు సమ్మె ఢిల్లీ ప్రాంతంలో ఏడాదిపాటు కొనసాగిందన్నారు. మూడు రాష్ట్రాలలో ఎన్నికల నేపథ్యంలో మోదీ దిగి వచ్చి రైతులకు క్షమాపణ చెప్పి నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి ఎన్నికల తర్వాత మళ్లీ నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. వెంటనే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిలన్నారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా రైతుల నిరసనకు మద్దతుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశి కుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కే. నారాయణ, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా రైతులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028